క్లుప్తంగా

సర్కార్ బడుల్లోనే మెరుగైన బోధన



పెబ్బేరు రూరల్: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన బోధన అందుతుందని జిల్లా నోడల్ అధికారి వరలక్ష్మి అన్నారు. శనివారం శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధన, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తూ, రుచికరంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రయ్య, ఉపాధ్యాయులు మోహన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మప్ప, శ్వేత పాల్గొన్నారు.

నేతన్నలకు అండగా ప్రభుత్వం



అమరచింత: చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు అన్నారు. శనివారం పట్టణంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ చేనేత కార్మికులకు మగ్గం ఉన్న ప్రతి కార్మికుడికి నెలకు రూ.3 వేలు అందించడం సంతోషకరమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో రాజేందర్‌సింగ్, రమేష్ ముదిరాజ్, నరసింహులుగౌడ్, బాలరాజ్ పాల్గొన్నారు.

దళితబంధు ఎంపికలో రాజకీయలొద్దు



అమరచింత: దళితబంధు ఎంపికలో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలంటూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వం దళితులను ఆదుకోవడం కోసం ప్రవేశపెట్టిన పథకం దళిత వర్గాల్లో చిచ్చురేపకూడదన్నారు. జనాభా ప్రతిపాదికన మున్సిపల్ కేంద్రంలో దళితబంధు ఎక్కువ యూనిట్లు మంజూరు చేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా నిరుపేద దళితులను గుర్తించి సమన్యాయం చేయాలని లేని పక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో అజయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందిస్తాం



పాన్‌గల్: మండలంలోని అన్నారం, అన్నారం తండా రైతులకు కేఎల్ఐ డీ–8 కాల్వ ద్వారా సాగునీరు అందిస్తామని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం ఆయా గ్రామాల సమీపంలో ఉన్న డీ–8 కాల్వ ద్వారా మైనర్ కాల్వలను తవ్వించేందుకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశానుసారం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహ, సుధాకర్‌రెడ్డి, రాములు, బాలునాయక్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



వనపర్తి టౌన్: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శిగా గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన అడ్డాకుల పవన్ కళ్యాణ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పార్టీ తనకిచ్చిన ఈ బాధ్యతలకు న్యాయం చేస్తానని, పార్టీ అభివృద్ధే లక్ష్యంగా శక్తివంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో నరేంద్ర భూపతి, రాము, బొలమోని రాములు, చుక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహానేత నిను మరువం

వనపర్తి టౌన్: పేదల పెన్నిధిగా పేరొంది, వారి కష్టాలను తొలగించేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో దేవుడిలా స్థానం దక్కించుకున్న ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కదిరె రాములు, కమ్మర్‌మియా, కిరణ్‌కుమార్, అక్తర్, దివాకర్ యాదవ్, బాబా, వెంకటేష్, రాగివేణు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడిలో..

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెంటన్నయాదవ్, వాకిటి శ్రీనివాసులు, గట్టుమన్యం, దయాకర్, అబ్దుల్ వహీద్, రాజు, ప్రవీన్‌రెడ్డి, కృష్ణయ్య, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘనపురం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సేవలు మరవలేనివని జిల్లెల ఆదిత్యారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా, షాపురంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంచారు. కార్యక్రమంలో రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, నాగేశ్వర్, డాక్టర్ నరేందర్‌గౌడ్, దేవిజానాయక్, జయకర్ పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల ఆశాజ్యోతి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయేజ్ అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, గొల్లబాబు, మేస్త్రీ శ్రీనివాసులు, దన్వాడ బాలస్వామి, లక్ష్మయ్యయాదవ్, మల్లేష్‌యాదవ్, రవిందర్‌రెడ్డి, ముజీప్, నాగేంద్రబాబు, ముస్తఫా తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండంలోని పెద్దగూడెంలో మండల కాంగ్రెస్, యువజన సంఘం ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేష్, గుముడాల రాములు, పుట్ట రాములు, జానకి, కొండన్న, గోవిందు, వెంకటయ్య, సత్యనారాయణ, శివన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురంలో..

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు, నాయకులు సొప్పరి రమేష్, రాములు, హాఫీజ్, శ్రీనివాసులు, సీతారామరాజు, మధు, రాములు, నరేష్, అనిల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: వైఎస్సార్ ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పనిచేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న అన్నారు. మండల కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జగదీష్, వడ్డెకృష్ణ, అంజాద్‌అలీ, రాంచెంద్రయ్య ,సత్య శీలారెడ్డి, రాములు, భాలు, సాయిబాబా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంలో కాంగెస్ర్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిరంజన్, ఎండీ ఇర్షాద్, వహీద్, ఇలియాస్, మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, యూనీస్‌ఖాన్, బ్రహ్మయ్య, మైనుద్దీన్, సాధిక్‌పాష తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్, సుధాకర్‌రావు, కొంకి రమేష్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: దివంగత మహానేత రాజశేఖరరెడ్డి సేవలు మరువరానివని వైఎస్సార్‌టీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కుర్మన్న అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ జెండాకట్ట వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈమేరకు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుదాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కొత్తకోట చౌరస్తాలో..



గోపాల్‌పేటలో..



మదనాపురంలో..



ఖిల్లాఘనపురంలో..

ఎంబీబీఎస్ విద్యార్థులకు సన్మానం



కొత్తకోట: పట్టణ కేంద్రంలోని దండుగడ్డ కాలనీకి చెందిన విద్యార్థులు కదిరె శ్రీవిద్య, రాహుల్‌యాదవ్, ముంత వర్షిత ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించడంతో వారిని యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఎంబీబీఎస్ చదువు విజయవంతంగా పూర్తి చేసి నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలని పలువురు యాదవ సంఘం నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీచుపల్లి రాములుయాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంటన్నయాదవ్, కురుమూర్తి దేవస్థానం పాలక మండలి సభ్యుడు శంకర్‌యాదవ్, యాదవ సంఘం నాయకులు సత్యంయాదవ్, లక్ష్మయ్యయాదవ్, మన్యంయాదవ్, సాయిలుయాదవ్, వెంకటేష్ యాదవ్, రాములుయాదవ్, తిమ్మన్నయాదవ్ తదితరులు ఉన్నారు.

సర్వే కోసం రైతులను బెదిరిస్తారా?



వనపర్తి టౌన్: బైపాస్ రహదారి నిర్మాణం పేరుతో తమ పట్టా పొలాల్లో పోలీసులు బెదిరించి దౌర్జన్యంగా సర్వే చేయిస్తున్నారని పట్టణంలోని మెట్టుపల్లి శివారు రైతులు ఆరోపించారు. ఈ మేరకు శనివారం కొత్త బస్టాండ్ సమీపంలో రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ పట్టా భూముల్లో సర్వే చేయవద్దని హై కోర్టు స్టే ఇచ్చినా.. పోలీసులు స్టేను ఏమాత్రం లెక్కచేయకుండా తమని బెదిరించి అధికారులతో సర్వే చేయిస్తున్నారని వాపోయారు. శుక్రవారం సర్వేను అడ్డుకున్న రైతులను పోలీసులు బలవంతంగా లాక్కెళ్లి స్టేషన్‌లో నిర్బంధించి పనులు పూర్తయిన తర్వాత వదిలేశారని అసహనం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో అధికారులు, కాపాడాల్సిన పోలీసులు బలవంతపు, బెదిరింపు చర్యలకు పాల్పడితే తమలాంటి పేదల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కోర్టు తీర్పుకు విరుద్ధంగా వ్యవహరించడం సరైంది కాదని, రైతుల పక్షాన అండగా ఉంటామని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటయ్య యాదవ్ మద్దతు ప్రకటించారు. రైతులు లక్ష్మన్, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దీపం సిలిండర్లకు రూ. 400 సబ్సిడీ ఇవ్వాలి

పాన్‌గల్: కేంద్ర ప్రభుత్వం ఉజ్వల సిలిండర్లకు ప్రకటించిన రూ.400 సబ్సిడీని దీపం సిలిండర్లకు కూడా వర్తింపజేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దీపం సిలిండర్లకు రూ.200, ఉజ్వల సిలిండర్లకు రూ.400 సబ్సిడీ ప్రకటించడం సరికాదన్నారు. దీపం, ఉజ్వల పథకాల కింద కనెక్షన్లు తీసుకున్న వారందరూ పేద, మధ్య తరగతి ప్రజలని, ఇందులో వివక్షత చూపడం సరికాదన్నారు. ఉజ్వల కనెక్షన్ల కంటే దీపం కనెక్షన్లు ఎక్కువగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. కేంద్రం ప్రకటించిన సబ్సిడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ భరించి సిలిండర్లను తక్కువ ధరకు అందించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. సమావేశంలో లక్ష్మి, లాలమ్మ, చెన్నమ్మ, దేవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళావతమ్మ

ఎండిన పంటలకు పరిహారం అందించాలి

పాన్‌గల్: నెల రోజులుగా వర్షాభావం కారణంగా ఎండిన వర్షాధార పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, కళావతమ్మ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో లింగయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ పార్టీ సాధారణ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా నాలుగేళ్లుగా అమలు కావడం లేదన్నారు. ఇతర బీమా పథకాలు అమలు లేవని దీంతో రైతులు నష్టపోతున్నారని వాపోయారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సాగుచేసిన మొక్కజొన్న 70 శాతం, కందులు, పత్తి పంటలు కూడా 80 శాతానికి పైగా దెబ్బతిన్నాయని, మరో పది రోజులు వర్షాలు పడకపోతే మొట్ట పంటలు పూర్తిగా ఎండిపోతాయన్నారు. దెబ్బతిన్న పంటలను వెంటనే అంచనా వేసి రైతులకు పరిహారం అందించాలని కోరారు. వరి పంటలకు కూడా సక్రమంగా బీమా, కేఎల్ఐ కాల్వల ద్వారా సాగునీరు అందడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. సమావేశంలో ఉప సర్పంచ్ బాలస్వామి, రాముడు, నర్సింహ, శంకరయ్య, కాకం రాముడు, హరీష్, దేవేంద్రం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీరామ్

సైబర్ మోసాలు..

పెబ్బేరు రూరల్: గుర్తుతెలియని వ్యక్తుల మాయ మాటలు నమ్మిన ఓ వ్యక్తి రూ.35 వేల నగదు పోగొట్టుకున్న ఘటన వనపర్తి పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ యుగంధర్‌రెడ్డి తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి పట్టణంలోని, బ్రహ్మంగారివీధికి చెందిన ముద్దంగుల చంద్రయ్యకు జూలై 30న ఓ ఫోన్ కాల్ వచ్చింది. నేను పెద్దమందడి ఏఎస్ఐ అశోక్‌ని మాట్లాడుతున్నాను.. మా కానిస్టేబుల్‌కు యాక్సిడెంట్ జరిగి ఆస్పత్రిలో ఉన్నాడు. నేను మా కానిస్టేబుల్‌తో రూ.35 వేలు పంపిస్తాను అని నమ్మకంగా చెప్పాడు. నేను నీ వా ట్సాప్‌కు ఆస్పత్రి స్కానర్ పంపుతాను డబ్బులు పంపించు అని చెప్పాడు. దీంతో నేను వెంటనే ఆ స్కానర్‌కు రూ.35 వేలు పంపించాను. అంతటితో ఆ ఫోన్ నంబరు స్విచ్ ఆఫ్ వస్తుందని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలియజేశారు.

మాయ మాటలు నమ్మి..

గుర్తు తెలియని వ్యక్తుల మాయ మాటలు నమ్మిన ఓ వ్యక్తి రూ.45 వేల నగదు పోగొట్టుకున్న ఘటన వనపర్తి పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ యుగంధర్‌రెడ్డి తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి పట్టణంలోని బండారునగర్‌కు చెందిన శివనందాచారికి వారి బంధువు నుంచి పార్సిల్ రావల్సి ఉంది. ఆ పార్సిల్ లేటు అవడంతో అతను గూగుల్ లోంచి కొరియర్ కాల్‌సెంటర్ నంబరు తీసుకుని ఆగస్టు 7న ఫోన్ చేయగా వారు ఎత్తలేదు. వెంటనే అక్కడి నుంచి అతడికి ఫోన్ వచ్చింది. ఫోన్ ఎత్తి మాట్లాడగా.. మీ అడ్రస్‌ను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. అందుకు రూ.2 అవుతుందని వెంటనే అతని ఫోన్‌కు లింక్ పంపారు. ఆ లింక్ ఓపెన్ చేసి అతని అడ్రస్ మొత్తం ఎంటర్ చేయమన్నారు. దీంతో అతను వెంటనే అడ్రస్‌తో సహా ఫోన్‌పే నంబరు ఎంటర్ చేశాడు. చేసిన 5 నిమిషాలకు ఒక సారి వేర్వేరు ఖాతాల్లోంచి రూ.5 వేల చొప్పున 9 సార్లు రూ.45 వేలు కట్ అయ్యాయి. అంతటితో ఆ ఫోన్ నంబరు స్విచ్ ఆఫ్ చేశారు. బాధితుడు మోసపోయినట్లు గుర్తించి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దరఖాస్తుల ఆహ్వానం

వీపనగండ్ల: పొలంగట్లపై కొబ్బరి మొక్కలు నాటుకునేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను అందజేస్తామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కతలప్ప, ఏపీఓ శేఖర్‌గౌడ్ తెలిపారు. సన్న, చిన్న కారు రైతులు ఈ పథకానికి అర్హులని, గతంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఎలాంటి లబ్ధి పొందని రైతులకు మాత్రమే కొబ్బరి మొక్కల అందిస్తామని తెలిపారు.

మిల్లెట్ పల్లి చెక్కి పంపిణీ



మదనాపురం: మండలంలోని దంతనూరు ప్రాథ మిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు సర్పంచ్ శ్రావణి ప్రభుత్వం ద్వారా వచ్చిన మిలెట్ చెక్కి పల్లీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులు, ఆరోగ్యం కాపాడేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమలలో ఎస్ఎంసీ చైర్మన్ నరేందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర్వులు వెలువడే దాకా సమ్మె విరమించం



పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ కార్యాలయం ఆవరణలో రెండో ఏఎస్ఎంల చేస్తున్న సమ్మె 18వ రోజుకు చేరింది. శనివారం ఏఎస్ఎంలతో పాటు పీహెచ్‌సీలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమ్మె కూర్చున్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఎంల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ మాట్లాడుతూ ఏఎస్ఎంల ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిటీని వేసేందుకు అంగీకరించిందన్నారు. దానికి సంబంధించి ఉత్తర్వులు వెలువడే దాక సమ్మె కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో జ్యోతి, చంద్రమ్మ, లక్ష్మీనర్సమ్మ, శాంత, శైలజ, శ్రీదేవి, కొండమ్మ, సుమిత్ర, పార్వతి, రాధ, శ్రీదేవి, శారద, లావాణ్య, లలిత ఉన్నారు.

అభివృద్ధిని వివరిద్దాం



కొత్తకోట రూరల్: గడిచిన తొమ్మిదేళ్లలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు వనపర్తి నియోజవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి సూచించారు. శనివారం పెద్దమందడి మండలంలోని గట్లఖానాపూర్‌లో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు తీసుకొచ్చి పెద్దమందడి మండలాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. ఉమ్మడి పాలనలో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మెడికల్ కాలేజీ, 1000 పడకల ఆస్పత్రితో పాటు రోడ్ల విస్తరణ చేసి అభివృద్ధి అంటే ఏంటో చూపించారన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, సర్పంచ్ కోట్ల వెంకటేష్, మండల రైతుబంధు అధ్యక్షుడు రాజా ప్రకాష్‌రెడ్డి, వెంకట్‌స్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివశంకర్, హన్మంత్, వేణు ఉన్నారు.

అప్పరాలలో..

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ ఫలాలు సాధ్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. కొత్తకోట మండలంలోని అప్పరాల ఎంపీటీసీ చిట్టెమ్మ, మాజీ సర్పంచ్ మాసన్న, కేశవులు బీఆర్‌ఎస్ నాయకుడు అయ్యగారి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా.. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

కాంగ్రెస్ విజయానికి కలిసి పనిచేద్దాం



అమరచింత: రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ నాయకుడు ప్రశాంత్ కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన మహంకాళి విష్ణు పద్మశాలీల సంఘం అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రశాంత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవ్వరికి టికెట్ వచ్చినా అందరం కలిసి పార్టీ గెలుపు కోసం పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో జుబేర్ అహ్మద్, జాన్, విష్ణువర్ధన్‌యాదవ్, కుమ్మరి బాలస్వామి, మన్నాన్, ఆయూబ్,వెంకటేష్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లిలో అనారోగ్యంతో మృతిచెందిన ఎల్లమ్మ భౌతికయానికి శనివారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళలర్పించి, బాధిత కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్ ఉన్నారు.

అండగా ఉంటాం

మాధరావుపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఈశ్వరయ్య మృతి చెందారు. ఎంపీటీసీ ఫోరం జిల్లా కన్వీనర్ సుబ్బయ్యయాదవ్, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామన్నారు. రూ.5,500 ఆర్థికసాయం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



గోపాల్‌పేట: తెలంగాణ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. పేదప్రజలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సత్యశీలారెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

వీపనగండ్ల: ఓటరు నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్‌బాడీ పవన్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

34 దరఖాస్తులు

నూతన ఓటర్ నమోదు కోసం శనివారం నిర్వహించిన ప్రత్యేక క్యాంపులో 34 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపును డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్ పరిశీలించారు.

పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, ఓటరు లిస్టులో చనిపోయిన వ్యక్తుల ఓట్ల తొలగింపు తదితర అంశాలపై బీఎల్‌ఓలతో ఆరా తీశారు. అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు పూర్తి చేసుకునే యువత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా గ్రామాలల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన బీఎల్‌ఓలకు సూచించారు. కార్యక్రమంలో డీటీ చక్రపాణి, ఆర్ఐ మహేష్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

అమరచింత: కొత్త ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో పేర్లలో ఉన్న తప్పొప్పులను సవరించేందుకు బీఎల్‌ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ చాంద్‌పాషా కోరారు. శనివారం మండలం, మున్సిపాలిటీలోని పోలింగ్ బూత్‌లను సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. శనివారం ఆయా గ్రామాల నుంచి 52 దరకాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటయ్య, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.



వీపనగండ్లలో ఓటరు నమోదులో సిబ్బందికి సూచనలు ఇస్తున్న అడిషనల్ కలెక్టర్ పవన్



వీపనగండ్లలో బీఎల్‌ఓలకు సూచనలు ఇస్తున్న డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్

ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

వీపనగండ్ల: ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠాన్ని నేర్పుతామని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, సంగినేనిపల్లి సర్పంచ్ మౌలాలి అన్నారు. శనివారం సంగినేనిపల్లిలో ఇటీవల మృతి చెందిన వెంకటేశ్వర్లు స్మారక స్థూప ఆవిష్కరించారు. అనంతరం బొల్లారంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసన తెలియజేశారు. రాబోయే రోజులలో ప్రజలు, రైతులు, నిరుద్యోగులను ఏకం చేసి ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, రాంచంద్రయ్యగౌడ్, ఆశన్న, ఈశ్వర్, ఆంజనేయులుగౌడ్, శేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: కేంద్ర ప్రభుత్వం అధిక ధరలు, నిర్యుద్యోగ సమస్య తగ్గించడంతో పాటు ఉపాధి హామీ పనులకు నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి కురుమయ్య మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర, కూరగాయల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అమాయకుల చావుకు కారణం అవుతున్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రావణ కాష్టంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలస్వామి, పరమేశ్వరాచారి, మదన్, గట్టయ్య, కురుమయ్య, మన్యం, బీసన్న, మద్దిలేటి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో ఆందోళన చేస్తున్న నాయకులు